కడపలో శ్రీలీల సందడి

షోరూం ప్రారంభిస్తున్న శ్రీలీల

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలో ప్రముఖ సినీనటి శ్రీలీల సందడి చేశారు. శుక్రవారం నగరంలో కొత్తగా తీర్చిదిద్దిన కళ్యాణ్ జ్యువెలరీ షోరూం ప్రారంబోత్సవానికి ఆమె విచ్చేశారు. ఆమె చూసేందుకు యువత మండుటెండను కూడా లెక్కల చేయలకుండా జగనం పడిగాపులు కాశారు. యువత కోరిక మేరకు శ్రీలీల స్టేజిమీద చిన్న స్టెప్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకర్షణీయమైన ఆభరణాల కలెక్షన్‌తో ఆభరణాల ప్రేమికులను ఆకట్టుకుందని చెప్పారు. వినియోగదారుల అవసరాలకు తగ్గట్లు ఆభరణాలను అందించే సమగ్ర వ్యవస్థను అందుబాటులోకి తేవడం హర్షనీయమని తెలిపారు. కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణ్‌రామన్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆభరణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. షోరూం ప్రారంభం సందర్భంగా కొనుగోలుదారులకు విస్తృతమైన ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. తాము విక్రయించే ఆభరణాలన్ని బిఐఎస్ హాల్ మార్క్ కలిగి ఉంటాయని చెప్పారు. ఎక్స్ఛేంజ్, బై-బ్యాక్ విధానాలను సంస్థ అమలు చేస్తుందన్నారు.

కూటమికి సర్దుపోట్లు?

- జమ్మలమడుగు అభ్యర్థిత్వాలపై చర్చ!
- ఎమ్మెల్యే టికెట్ వైపు భూపేష్‌రెడ్డి మొగ్గు
- ఆత్మీయ సమావేశంలో చర్చకు అవకాశం

అరవ శ్రీధర్

సుగవాసి బాలసుబ్రమణ్యం

ఆదినారాయణరెడ్డి

భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కూటమికి సర్దుపోట్లు తప్పడం లేదు. టికెట్ల కేటాయింపుల్లో స్పష్టత కొరవడిన ఫలితంగా మార్పు చేర్పులకు శ్రీకారం చుట్టింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి యనమల భాస్కర్‌రావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. టిడిపి జమ్మలమడుగు టికెట్‌ను బిజెపికి కేటాయించింది. అప్పటికే జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా భూపేష్‌రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజలకు చిరపరిచితునిగా మారడం తెలిసిందే. టిడిపి అధిష్టానం టికెట్ల కేటాయింపుల్లో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంది. టిడిపి అభ్యర్థులు ఆశించిన స్థానాలను కూటమికి కేటాయించాల్సి వచ్చింది. జమ్మలమడుగు, రాజంపేట, రైల్వేకోడూరు స్థానాల్లో టిడిపికి పట్టు ఉంది. ఈ స్థానాలను కూటమి అభ్యర్థులకు వదులుకోవడంతో కూటమిలో అంతర్మథనం నెలకొంది. రాజంపేట అసెంబ్లీ టికెట్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రచారం సాగిన సుగవాసి బాలసుబ్రమణ్యానికి కేటాయించింది. రాజంపేట ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు ఆశించారు. రైల్వేకోడూరులో కూటమి అభ్యర్థి భాస్కర్‌రావు మార్పు అనివార్యంగా మారింది. వైసిపి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నాలుగు దఫాలుగా గెలవడంతో వ్యతిరేకత కనిపిస్తోంది. టిడిపి అధిష్టానం అభ్యర్థిని బరిలో నిలిపి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. టికెట్‌ను జనసేనకు కేటాయించింది. జనసేన ఎవరికీ తెలియని భాస్కర్‌రావు పేరును ప్రకటించింది. టికెట్ కేటాయింపు వ్యవహారం పట్ల వ్యతిరేకత వ్యక్తం కావడం తెలిసిందే. సర్వే పేరుతో అరవ శ్రీధర్ పేరును ప్రకటించాల్సి వచ్చింది. జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై అసంతృప్తి నెలకొంది. కూటమిలో అసంతృప్తు నెలకొంది. ఫలితంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా భూపేష్‌రెడ్డికి కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు ఉన్నాయి. టిడిపి అధిష్టానం కూటమి తరుపున జమ్మలమడుగు టికెట్‌ను బిజెపికి వదులుకుంది. బిజెపి తరుపున మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి బరిలో దిగనుండడం, భూపేష్‌రెడ్డిని పార్లమెంట్ బరిలో నిలపడంతో ఎక్కడో వ్యత్యాసం కనిపిస్తోంది. జమ్మలమడుగు వంటి ఫ్యాక్షన్ ప్రాంతంలో కూటమి ఓటర్లు పూర్తిస్థాయిలో కమలానికి బదలాయింపు కావడం ఎంతవరకు సాధ్యమనే అనే సందేహాలూ ఉన్నాయి హోరాహోరీ పోరుతప్పని ప్రాంతంలో రెండు, మూడు శాతం ఓట్ల తేడాతో గెలుపు ఓటములను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మార్గాంతరమేమిటనే ప్రశ్న వేధిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో తాజా ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థుల్లో మార్పుచేర్పులపై చర్చ నడిచే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

హంతకులు, నిజాయితీకి మధ్య పోటీ

- బస్సుయాత్రలో వైఎస్.షర్మిల

ప్రజలకు అభివాదం తెల్పుతున్న వై.ఎస్.షర్మిల, సునీత, ఎన్.డి.విజయజ్యోతి

ప్రజాశక్తి-కాశినాయన/కలసపాడు/పోరుమామిళ్ల/బద్వేలు/అట్లూరు

కడప పార్లమెంట్ ఎన్నికలు హంతకులు, నీతి నిజాయితీపరుల మధ్య జరుగుతున్నాయని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. శుక్రవారం బద్వేలు నియోజవకర్గంలోని కాశినాయన మండలం అమగంపల్లెలో ఆమె బస్సుయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి కలసపాడుకు చేరుకుని సెయింట్ పాల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పోరు మామిళ్ల, బి.కోడూరు, బద్వేలు, అట్లూరు మండలాల్లో బస్సుయాత్ర తొలిరోజు సాగింది. బస్సుయాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ మా చిన్నాన్న, సోదరి సునీత తండ్రి, మాజీ సిఎం వైఎస్ఆర్ తమ్ముడు వివేకానందరెడ్డిని గొడ్డలితో హత్య చేసి హింసాత్మకంగా చంపిన వ్యక్తికి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెడు తున్నాడని పేర్కొన్నారు. హంతకులను చట్ట సభలకు వెళ్లకుండా చేసేందుకు కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నన్నారు. చిన్నాన్న వివేకా చివరి కోరిక నేను ఎంపీగా పోటీ చేయడమేనన్నారు. అందుకే ఈ రోజు హంతకులకు వ్యతిరేకంగా నిలబడి పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వివేకానం దరెడ్డిని చంపి ఐదేళ్లయినా హంతకులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. సాక్షాధారాలతో ఇటు ప్రజలు అటు సిబిఐ అధికారులు తేల్చినా, అన్ని సాక్షాలు ఉన్నా వివేకా నందరెడ్డిని చంపించిన హంతకున్ని జగన్మోహన్‌రెడ్డి ఎందుకు వెంటబెట్టుకుని తిరుగుతున్నాడని ప్రశ్నించారు అలాంటి హంతకులను పార్లమెంట్ పంపించేందుకు జగన్ సిద్ధపడ్డాడని, వీరిద్దరినీ మనం ఓడిస్తే తప్ప ఈ రాష్ట్రం బాగుపడదని పేర్కొన్నారు. హంతకులు జిల్లాను పరిపాలించడం మీకు ఇష్టమా అని ప్రశ్నించారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టి ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కానీ పోలవరం కానీ కడప స్టీల్ ప్లాంట్ గాని ఏవి కేంద్రాన్ని అడక్కుండా బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికా రంలో వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమ కూడా లేదని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపనల ప్రాజెక్టుగా మార్చారన్నారు. జగన్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యాక శంకు స్థాపన చేశారు తప్పితే ఉపయోగం లేదన్నారు. వివేకా కుమార్తె సునీత మాట్లాడుతూ తన తండ్రి వివేకానందరెడ్డి చివరి కోరిక తీర్చేందుకు ముందు వచ్చిన షర్మిలకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. వివేకాను చంపింది ఎవరు అనే విషయం బట్టబయలైనా అవినాష్‌రెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు మీకు కావాలా మంచి పరిపాలన మీకు కావాలా అని ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధంతో అవి నాశ్‌రెడ్డిచాలని కోరారు. హత్య చేయించిన వాళ్లే మళ్లీ ఎంపీ బరిలో ఉన్నారని మండిపడ్డారు. కడపలో తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారంటే అది మనందరి అదృష్టమని భావించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని వైఎస్ఆర్ పాలన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వంలో నియోజకవర్గం ఏమి అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. భూ కబ్జాలు, ఇసుక మాఫియా, ఎక్కడపడితే అక్కడ దౌర్జన్యాలు తప్ప ఏమి అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహన్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమగంపల్లె వల్ల బస్సుయాత్ర సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ జగన్ కోసం షర్మిల ఎంతో కష్టపడ్డానని తెలిపారు. ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానన్నారు. తనను జగన్ పక్కన పెట్టారని, కష్టపడ్డా గుర్తింపు లేదని పేర్కొన్నారు. మాకు వైఎస్ఆర్ దేవుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని తెలిపారు. వైఎస్ఆర్‌ను షర్మిలలో చూస్తున్నామని చెప్పారు. ఆమె న్యాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్‌రామ్

- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్‌పి కృష్ణారావు

జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిషిక్త్ కిషోర్

జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి-రాయచోటి

దేశ స్వాతంత్ర్యం కోసం పోరా డుతూనే, మరోవైపు సామాజిక కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ కొనియాడారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మహోన్నతమైన సేవ చేశారన్నారు. జగ్జీవన్‌రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడితే ఆయనకి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. 1971లో భారతదేశానికి, పాకిస్తాన్‌కి మధ్య జరిగిన యుద్ధ సమయంలో బాబు జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం పట్ల అదే స్ఫూర్తిని జిల్లా ప్రజలందరూ కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు. **జిల్లా పోలీస్ కార్యాలయంలో...:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్‌పి బి.కృష్ణారావు ఘన నివాళులర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. అట్టడుగు వర్గాల అభున్నతికి, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం ఎనలేని పోరాటం చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్, ఎఎఒ కృష్ణుడు, ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎఆర్‌ఆర్‌ఐ పెద్దయ్య, ఎఆర్‌ఆర్‌ఐ శ్రీనివాస్, పోలీసు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు.

నిందితుడికి కొమ్ముకాస్తున్న పోలీసులు

- బహుజన యువసేన అధ్యక్షులు పునీత్

పోలీసులతో వాగ్వాదం చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి-మదనపల్లి

పట్టణంలో చీటీలు వేసి నష్టపోయిన బాధితులకు న్యాయం చేయలేని పోలీసులు నిందితుడికి అండగా నిలుస్తున్నారని బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ అన్నారు. శుక్రవారం కృష్ణానగర్‌లోని చీటీల నిర్వాహకులు ఎయిర్‌టెల్ సుధాకర్‌రెడ్డి అన్న ఎపిపి జయణరాయణరెడ్డి గృహంలో చీటీలు వేసి నష్టపోయిన బాధితులు తమకు డబ్బులు చెల్లిస్తున్నారని అక్కడికి వెళ్లారు. అక్కడ బాధితులకు, జయణరాయణరెడ్డికి వాగ్వాదం జరిగింది. కష్టపడి రూపాయి రూపాయి పోగు చేసుకున్నామని, ఆ సొమ్మును వారి పిల్లల చదువు కోసం, పెళ్లిళ్ల కోసం, భవిష్యత్తు కోసం కూడబెట్టి కొన్న సొమ్మును వివిఎస్ఆర్ గ్రాండ్ సుధాకర్‌రెడ్డి వద్ద చీటీల రూపంలో నెల నెల కట్టామన్నారు. జయనారాయణరెడ్డి ఇంట్లోకి బాధితులకు రహస్యంగా 40 శాతం అమౌంట్ ఇస్తా మని కొంతమందిని బాధితులను పిలిపిం చుకు న్నారు. ప్రభాకర్‌రెడ్డి అనే వ్యక్తికి రూ.10 లక్షలు ఇవ్వాల్సి ఉండగా రూ.5 లక్షల చెక్కు రూపంలో ఇచ్చారు. మరో వ్యక్తికి ఐదు లక్షలకు గాను రూ.1.50 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కున్నారు. డబ్బులు ఇస్తున్న సమాచారాన్ని తెలుసు కున్న మరి కొంతమంది బాధితులు బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్‌తో కలసి జయనా రాయణరెడ్డి ఇంటిని ముక్కుముడిగా ముట్టడిం చారు. అక్కబేన్న సుధాకర్ రెడ్డి బయట రాకుండా దాక్కున్నాడు. ఎందుకు సగం డబ్బులు మాత్రమే పంచుతున్నారని జయనారాయణ రెడ్డిని ప్రశ్నిం చారు. లేదు నేను పంచలేదు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. పంచుతున్నట్లు పక్కా ఆధారాలు చూపిస్తామని పునీత్ అనడంతో చేసేదేమీ లేక జయనారాయణరెడ్డి సైలెంట్ అయి పోయాడు. మా డబ్బులు కచ్చితంగా ఇవ్వాలని బాధితులు పట్టుపట్టారు.. ఇంట్లోనే దాదాపు గంటసేపు పైగా బాధితులకు జయ నారా యణరెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. డబ్బులు ఇచ్చేదే లేదని నారాయణరెడ్డి బాధితులకు తేల్చి చెప్పాడు. నారాయణరెడ్డి బాధితుల మధ్య వాగ్వాదం జరుగుతుండగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇంట్లోకి ఎందుకు వచ్చారంటూ వన్ టౌన్ సిఐ వలీ బాష బాధితులను ప్రశ్నించారు. దొంగగా కొంతమందికి మాత్రమే డబ్బులు ఎలా ఇస్తారంటూ పోలీసులను నిలదీశారు. డబ్బులు ఇచ్చేంతవరకు ఇక్కడ నుంచి కదిలే ప్రసక్తే లేదని బాధితులు పోలీసులకు తేల్చి చెప్పారు. బాధితుల వైపు న్యాయం కోసం పోరాటం చేస్తున్న పునీత్ నుఅరెస్ట్ చేసి సిఐ వల్లి బాష సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాడు. ఆగ్రహించిన బాధితులు పునీత్‌ను అరెస్టు చేస్తే పోలీసులను అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చేసేదేమీ లేక పోలీసులు నెమ్మదిగా వాహనాలు ఎక్కి వెళ్ళిపోయారు.

నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పట్టణంలోని మసాపేట వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు ఖాదర్ బాషా మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం ఎంతో పుణ్యకార్యంగా భావిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ రియాజుద్దీన్, ప్రెసిడెంట్ సయ్యద్ నిజాముద్దీన్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ పబ్బి శెట్టి సురేష్ కుమార్, శ్రీక ృష?దేవరాయలు, డాక్టర్ రెడ్డన్న, రోటరీ క్లబ్ జిల్లా సభ్యులు సయ్యద్ అష్రఫ్ అలీ, అనసూయ, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : 'అతికారి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సుగవాసిని సన్మానిస్తున్న అతికారి దినేష్

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని జనసేన పార్టీ సమన్వ యకర్త అతికారి దినేష్ అన్నారు. రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసు బ్రమణ్యంను శు క్రవారం జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వీలవు తుందన్నారు. మదనపల్లికి తరలిపో యిన వైద్య కళాశాల తిరిగి రాజంపేటకు తెచ్చుకోవచ్చని తెలిపారు. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కావాలన్నా, మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్నా సుగవాసిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజాస్వామ్య రాజ్యం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలను మరో కురుక్షేత్ర యుద్ధంగా భావించి దుర్యోధన పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు : టిడిపి

ప్రజాశక్తి-పీలేరు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని వైసిపి నేత జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశపూ ర్వకంగా చంద్రబాబుపై నిందలు వేస్తూ వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందా లన్న ప్రయత్నాన్ని మాను కోవాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు హితవు పలికారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి వాలంటీర్లను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని, వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదని, ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు వాలంటీర్ వ్యవస్థ కాకుండా ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్ పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ కోరిందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నప్పటికీ గ్రామంలో సగటున 45 మంది వరకు పెన్షన్ దారులు ఉండగా రోజుకు 20మందికి పెన్షన్ చెల్లించినా రెండు రోజుల్లో పెన్షన్ ప్రక్రియ పూర్తి చేయచ్చని అన్నారు. పేదలు, వృద్దులు, వితంతువులు, వికలాంగుల పింఛనుతో జగన్మోహన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెర లేపారని ఆరోపించారు. మొట్ట మొదట రూ.35తో పెన్షన్ పథకం ప్రవేశపెట్టిందే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని రూ,200లు చేశారని, ఆ తర్వాత రూ.2000లకు పెంచింది కూడా చంద్రబాబేనని గుర్తు చేశారు. ఏడాదికి రూ.250లు పెంచి ఐదేళ్లల్లో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి లబ్దిదారునికీ పెన్షన్ రూ.4 వేలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోటపల్లె బాబు రెడ్డి, వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, పురం రామ్మూర్తి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, షామియానా జయన్న, కొత్తపల్లి శ్రీనాథ్‌రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, కోటపల్లె శివారెడ్డి, కోటపల్లె గ్యం నరేష్ రామ్ కుమార్ రెడ్డి, నల్లారి రియాజ్, కెజిఎన్ రెడ్డిబాష, ముబారక్, షౌఖత్, చాను, బాబు, రామకృష్ణ, చంద్రయ్య, సుబ్బయ్య, ప్రసాద్ వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా అన్నమయ్య 521వ వర్ధంతి

ప్రజాశక్తి-రాజంపేట రూరల్

తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి మహోత్సవాలు టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం ఆకట్టుకుంది. రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీమణి బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు తిరుపతికి చెందిన వెంకటకృష్ణయ్య బృందం హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి. కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు పాల్గొన్నారు.

నిరంకుశ బిజెపిని ఓడిద్దాం : విసికె

ప్రజాశక్తి-మదనపల్లి

మాట్లాడుతున్న శివప్రసాద్

నిరంకుశ బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని విసికె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విసికె పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శివప్రసాద్‌తోపాటు రిటైర్డ్ ఎంఇఒ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డ్ ఎఎస్‌పి పెద్దయ్య పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపిని ఒంటరి చేయాలని, ఆ పార్టీతో జతగట్టిన పార్టీలను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విసికె పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, పెద్దపాలెం రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు జనార్ధన్, వై.గంగాధర్, క్రాంతి, రెడ్డిప్రసాద్, బహుజన బీమ్ సేన అధ్యక్షులు పుంగనూరు శేషాద్రి, నాయకులు నాగరాజు, సుదీర్, నాగార్జున, నవీన్ నాయక్, విజయ్. అల్తాఫ్, గంగాధర్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెమోంటో ఇస్తున్న కళాశాల యాజమాన్యం

ఎంజెఆర్‌లో 'జెనిత్ 2కె24' సంబరాలు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులోని ఎంజెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జెనిత్ 2కె24 సంబరాలు అంబరాన్ని అంటాయి. కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నేషనల్ స్టూడెంట్స్ టెక్నికల్ సింపో సియం బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో ఎంజెఆర్ ఇంజినీరింగ్ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేయాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఇటు జెఎన్‌టియుఎ పరిధిలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టాప్ కాలేజీల్లో ఒకటిగా కూడా చోటు దక్కించుకోవడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చేసిన నృత్యాలు వారి ప్రతి భకు అద్దం పట్టాయి. కార్యక్రమానికి హీరో ఆకాష్ పూరి, సింగర్ అఫ్రోజ్ అలీ, సైకో రైడర్స్ (చెన్నై), కామెడియన్, యాంకర్ రవి కిషోర్ హాస్య కార్య క్రమాలు, వాళ్ళ ప్రతిభ విద్యార్థినీ, విద్యా ర్థులను ఎంతో ఉత్సహపరిచాయి. ఈ కార్యక్ర మంలో కళా శాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్‌రెడ్డి, వివిధ విభాగా ధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టా నరసింహులుకు నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

సి.పి.బ్రౌన్ గ్రంథాలయ పూర్వ బాధ్యులు 'కట్టా నరసింహులు' చిత్రపటానికి గ్రంథాలయ బాధ్యులు టి.రామప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం 'కట్టా' 77వ జయంతి నిర్వమించారు. కార్యక్ర మంలో డాక్టర్ చింతకుంట శివారెడ్డి, జి.హరిభూషణరావు, ఆర్.వెంకటరమణ, నీలకంఠేశ్వర్ పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - చాపాడు : మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో శుక్రవారం పోలీసులు ఖాదర్‌పల్లి, కేతవరం, విశ్వనాధ పురం, నెర్రవాడ గ్రామాలలో మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రశాంత వాతా వరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

సరెండర్ లీవ్ బకాయిల సంగతేంటి?

ప్రజాశక్తి - బద్వేలు : ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ బకాయిల చెల్లింపులు సరే, సరెండర్ లీవ్ బకాయిల సంగతేంటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం బద్వేలులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.25 వేల కోట్ల అన్ని రకాల బకాయిల్లో రూ. 5,500 కోట్లను మార్చి ఆఖరిలోగా చెల్లిస్తామని ఉద్యోగ, ఉపా ధ్యాయ జెఎసి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. హామీ మేరకు ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ బకాయిలను కొంతమేరకు చెల్లించిందని, అయితే ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పారు. సరెండర్ లీవ్ బకాయిలను ప్రభుత్వం రెండేళ్ళుగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించలేదన్నారు.

రంజాన్ వేళలు



ఇఫ్తార్	షహరీ
శనివారం (సా)	ఆదివారం (ఉ)
6.31	4.52

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

బాటవారిపల్లెలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని కె.బాటవారిపల్లి పంచాయతీలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు శివానందరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని ఎస్‌టి కాలనీ, న్యూ బిసికాలనీ, బాటవారిపల్లి, నీలప్పగారిపల్లి, చలమయ్యగారిపల్లి లో గడపగడపకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపిశ్రీదేవి రవికుమార్, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, సచివాలయం కన్వీనర్ మోహన్ రాజా, మాజీ సర్పంచ్ జిలాని, వైసిపి నాయకులు రవికుమార్, షకత్‌అలీఖాన్, జగన్మోహన్, రెడ్డప్ప, సుధాకర, దేవులపల్లిబాబు, కుమార్‌రెడ్డి, ఇంజేటి భాస్కర, ఆనంద్ గోపాల్, చిన్నప్పనాయుడు పాల్గొన్నారు.

వీణవిజయకుమార్‌రాజు సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సిలో శుక్రవారం ఉపాధ్యాయ ఉద్యమ నేత దివంగత వీణ విజయ్‌కుమార్ రాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణ విజయ్‌కుమార్‌రాజు ఎస్‌టియు సంఘాన్ని స్థాపించి ఉపాధ్యాయుల అనేక సమస్యలపై ఉద్యమించి ఉపాధ్యాయులకు ఎన్నో ప్రయోజనాలను ప్రభుత్వం నుంచి చేకూర్చారన్నారు. పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ సాధించిన ఘనత ఆయనదేనన్నారు. కార్యక్రమంలో విద్యాధికారి రఘునాథంరాజు. ఎస్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, రీజనల్ కన్వీనర్ నరసింహ, రాష్ట్ర నాయకులు ఓబులేసు, రాజంపేట, పుల్లంపేట, నందలూరు, పెనగలూరు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధులలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిఐ గంగనాథ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మండలంలోని కొర్లకుంట, తలముడివి, నూలివీడు, గాలివీడు ప్రధాన రహదారులలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పటిష్ట బందోబస్తు మధ్య ప్రజలను చైతన్యవంతం చేసేందుకే కేంద్ర రాష్ట్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.స్థానిక ఉన్న సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్రసాద్, ఎస్ఐ అంజిరెడ్డి, స్థానిక పోలీస్ సిబ్బంది, సిఆర్‌ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

స్థానిక నాయకులు, కార్యకర్తలతో ద్వారకనాథ్‌రెడ్డి

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బండారువారి పల్లి గ్రామం, కొండకింద కురువపల్లిలో శుక్రవారం గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించినట్లు జాతర నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ జాతరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ సాంబశివ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి ఇం స్థానిక నాయకులు, ప్రజలతో మాట్లాడారు.త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికలకు దుష్ట శక్తులన్నీ ఏకమయ్యాయని, ఈ ఐదేళ్ల కాలంలో జరిగిన మంచిని దృష్టిలో ఉంచుకొని మరోసారి వైసిపి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి పద్మశాలి, డైరెక్టర్ సురేంద్రనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రవీందర్‌నాథ్‌రెడ్డి, వైసిపి ప్రచార కార్యదర్శిఅయూబ్ బాషా, తంబళ్లపల్లి కన్వీనర్ చౌడేశ్వరి, నరేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్లపై వైసిపి రాజకీయ డ్రామా

ప్రజాశక్తి - కడప అర్బన్

సామాజిక పెన్షన్ల పంపిణీకి డబ్బులు మంజూరు చేయకుండా, టిడిపి వల్లే పెన్షన్లు ఆగిపోయాని చెబుతూ వైసిపి రాజకీయ డ్రామాలు అడుతుందని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బి.హరిప్రసాద్ విమర్శించారు. శుక్రవారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించడం ఖాయమని హెచ్చరించారు. పెన్షన్ సొమ్మును జగన్ అనుచులకు దోచిపెట్టారని విమర్శించారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ల డ్రామాలకు తెరలేపిందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల పెన్షన్లకు సంబంధించిన నగదు జమ చేయలేదని తెలిపారు. కొంతమంది వాలంటీర్లను అడ్డుపెట్టుకుని టిడిపిపై దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని చంద్రబాబు ఎన్నికల కమిషన్‌ను కోరారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ సినిమాకు ప్రతి చోటా రెవెన్యూ అధికారులను పెట్టించిన జగన్ సామాన్య ప్రజలకు పెన్షన్లు ఇవ్వాలన్న ఆలోచన లేదా అన్ని ప్రశ్నించారు. జగన్ కనుసన్నల్లో చీఫ్ సెక్రటరీ, డిజిపి పని చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ వీరిని ఎన్నికలకు దూరంగా ఉంచాలని కోరారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ప్రొద్దుటూరు నాయకులు ముక్తియార్, జిల్లా నాయకులు చలపతి, ఈశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధి సారధులను గెలిపించాలి

పులివెందుల రూరల్ : రాష్ట్ర అభివృద్ధి కోసం విశేషంగా కృషిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప జిల్లాను అభివృద్ధి చేసిన ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పులివెందుల మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వై.ఎస్. మనోహర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పాత ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. జెండామాను వీధి శ్రీనివాస థియేటర్ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ గంగాధర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కోళ్ల భాస్కర్, తోపాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఎస్.రామాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం షాబాద్ జిల్లా చాంద్వా గ్రామంవెలివాడ నందలి చమర్ కులంలో ఆయన జన్మించారు అన్నారు. అతి చిన్న వయసులో పార్లమెంట్లో ప్రవేశించిన దళిత నాయకుడు దేశం కోసం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. కార్యక్రమంలో ఎపిసిఎల్‌సి నాయకులు రెడ్డయ్య, బంజారా హక్కుల కన్వీనర్‌రెడ్డి నాయక్, పామయ్య, దళిత గళం నాయకులు నాగేశ్వరరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంకటరమణ, నారాయణ, సుబ్బయ్య, బద్రి పాల్గొన్నారు. **పీలేరు:** మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పీలేరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్‌బాషా, రెవెన్యూ ఉద్యోగులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి అందించిన సేవలు గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారులు సుబ్రహ్మణ్యం, రెడ్డి, కిరణ్, ఆర్ఐలు, విఆర్‌ఓలు, విఆర్‌ఎలు సిబ్బంది పాల్గొన్నారు. **ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..** ఎంఆర్‌పిఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు మండల అధ్యక్షులు చరణ్‌కుమార్ అధ్యక్షతన స్థానిక టిడిపి కల్యాణ మండపం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు

బి.కొత్తకోట : జగ్జీవన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బాస్ నాయకులు

పీలేరు : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

అర్పిచారు.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గ యువసేన అధ్యక్షులు ముస్తూరు విశ్వనాథ పాల్గొన్నారు. **నడిమికండ్రిగ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో..** పీలేరు ఎల్లమంద క్రాస్ సమీపంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బొమ్మలకుమార్, మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు గుర్రం నారాయణ, టిడిపి నాయకులు జివి రవి కుమార్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** జగ్జీవన్‌రామ్114వ జయంతిని పట్టణంలోని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) కార్యాలయంలో బాస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బాస్ జిల్లా కార్యదర్శి సింగన్న, తాలుకా ఇన్‌ఛార్జి కోగర్ మాధవ, గోకర వెంకటేష్, సొట్ట గంగాద్రి, చెన్నాగారిపల్లె నవీన్, శ్రీనివా సులు, శంకర, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **ములకలచెరువు :** మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత నాయ కులు, రిటైర్డ్ హెచ్‌ఎం ఆదినారాయణ, టీచర్ నరసింహులు కార్యక్రమంలో ఎంఇఎఫ్ నాయకులు గంగా ధర్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు చంద్ర, తనకల్లు మండలం దళిత నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయ కులు తోపు పారేసు, శ్రీరాములు, నరసింహులు, విజయ్ కుమార్ రమణప్ప పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** స్వాతంత్ర సమరయోధులు దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ బహుజనుల ఆరాధ్య దైవమని బిసి నాయకుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి బిసి వేదిక ఆధ్వర్యంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాలెం మాజీ సర్పంచ్ రామచంద్ర. హరినాథ, బసయ్య, కొండమ నాయుడు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

విష జ్వరాలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లి మండలం రాచవేటివారిపల్లిలో దోమల నివారణ, లార్వా నివారణ కోసం జరుగుతున్న అబేట్ పిచికారి (స్ప్రేయింగ్) ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సూపర్వైజర్ దేవేంద్రతో కలిసి పరిశీలించారు. ఫీవర్ సర్వే, పరిసరాల పరిశుభ్రత, లార్వా నియంత్రణ, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు ప్రబలకుండా, మలేరియా, టైఫాయిడ్, వైరల్ వంటి జ్వరాలు బారిన పడకుండా ప్రజలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాలలో నీటిని ఒకే చోట ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని, నీటి తొట్టెలు, బిందెలు, ఇతర పాత్రలపై మూత వేయాలని, నిరుపయోగంగా ఉన్న టైర్లు, వ్యర్థ పదార్థాలను తొలగించాలని పేర్కొన్నారు. జ్వర లక్షణాలు కలిగిన వారు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని, తగు చికిత్సలు పొందాలన్నారు. జ్వరాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఎండలు తీవ్రంగా

నీటి ట్యాంకును పరిశీలిస్తున్న వేణుగోపాల్

ఉన్నాయని, ప్రజలు ఉదయం, సాయకాలం మాత్రమే పనులు చేసుకోవాలని, కనీసం రోజుకు ఐదు లీటర్లు నీటిని త్రాగుతూ వడదెబ్బ నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా ఫీవర్ సర్వేలను నిర్వహిస్తూ లక్షణాలు కలిగిన వారికి వైద్య పరీక్షలు చేసి, చికిత్సలు అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దేవేంద్ర, ఎఎన్ఎం కవిత, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేడర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా :'బత్యాల'

మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కేడర్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో శుక్రవారం బత్యాల అనుచరులతో వెంకయ్య స్వామి గుడి వద్ద నుంచి లక్ష్మీ ప్యారడైజ్ థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయుడు రాజంపేట అసెంబ్లీ టికెట్‌ను బత్యాలకే కేటాయించి మా భవిష్యత్తుకు భరోసా కల్పించాలంటూ బత్యాల అనుచరులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు ఇప్పటికైనా మనసు మార్చుకుని బత్యాలకు టికెట్ ఇవ్వాలంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ టిడిపి జెండాలతో సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. శ్రీలక్ష్మి ప్యారడైజ్ థియేటర్ వద్ద కార్యకర్తలందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన నివాసంలో బత్యాల విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికలలో రాజంపేట అసెంబ్లీ స్థానానికి తాను పోటీ చేయనని చెప్పినప్పటికీ చంద్రబాబు నాయుడు పోటీ చేయించారని, ఓటమి చెందినా కూడా గత ఐదేళ్లకు పైగా భార్యా పిల్లలను, వృత్తిని ,ప్రవృత్తిని,వదిలి రాజంపేటకు వెళ్లి పార్టీ కోసమే కేడర్‌తో కలిసి అహర్నిశలు కృషి చేశానని అన్నారు. సర్వే రిపోర్టు కూడా తనకు సనుకూలంగా వచ్చిందని రాబోయే ఎన్నికలలో కూడా తనకే టికెట్టు ఇస్తున్నానని ప్రచారం చేసుకోమని చంద్రబాబు చెప్పి గత శుక్రవారం సుగవాసి బాలసుబ్రమణ్యానికి టికెట్ కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యానని అన్నారు. గత ఎన్నికలలో తాను స్థానికేతరుడని, రాజంపేటలో ఒక ఇల్లు కూడా కొనుగోలు చేసి కార్యాలయం ఏర్పాటు చేశానని తన కుటుంబ సభ్యుల ఓట్లు కూడా రాజంపేటలోనే ఉన్నాయని అన్నారు. ఈ ఎన్నికలలో స్థానికుడనని ఇప్పటికైనా చంద్రబాబు మనసు మార్చుకొని తనకు టికెట్ ఇవ్వకపోతే కేడర్ తీసుకునే నిర్ణయమే శిరోధార్యం అని అన్నారు.

వైసిపితోనే ముస్లింల అభివృద్ధి :'గడికోట'

ప్రజాశక్తి-చిన్నమండెం

ముస్లింల అభివృద్ధికి కృషి చేసేది వైసిపి ప్రభుత్వమేనని రాయ చోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని బోనమల గ్రామంలోని బోనమల కస్పా, కనకంటి వారిపల్లె, దళితవాడ, గొల్లపల్లె, పాలెంనగరి, సీపోలిమేరపల్లెలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనార్టీకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సిఎం జగన్ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఉర్దూను రెండో అధికారభాషగా గుర్తించారని, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చారని అన్నారు. సబ్‌ప్లాన్ ఏర్పాటు, మౌజం, ఇమామ్ సంక్షేమానికి సిఎం జగన్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే వైసిపికి అండగా నిలవాలని కోరారు.

వృద్ధురాలికి కరపత్రం అందిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ఎటువంటి లంచాలు లేకుండా పారదర్శకంగా పాలనను అందిస్తున్నారని చెప్పారు. చంద్రబాబును వృద్ధులకు పింఛన్లను అడ్డుకోవాలని ప్రయత్నించారని అయినా పింఛన్లను అందిస్తున్నామన్నారు. వాలంటీర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైసిపి పేదల పక్షపాత ప్రభుత్వమని మరల జగన్ సీఎం అయితే ప్రజారంజక పాలన అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపికి అండగా నిలిచి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్ర మంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు లోకేశ్వర్‌రెడ్డి, ఆఫ్రోజ్, మండల నాయకులు బాబురెడ్డి, ఎంపిటిసి వెంక టప్ప నాయుడు, వైస్ ఎంపిపి ఎజాస్‌అలీఖాన్, ఎంపి టిసి రమేష్, నరసయ్యస్వామి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, సర్పంచ్ లక్ష్మిరెడ్డి, నాగశేషా రెడ్డి, మాజీ సర్పంచ్ అమ్మాజీ, మండల జెసిఎస్ కన్వీనర్ అంజనప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదు :'మండిపల్లి'

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

వాలంటీర్ వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదని రాయచోటి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.రామాపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే టిడిపి వ్యతిరేకమని, రాబోయే ఉమ్మడి ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని అన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైసిపి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తి స్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని, గ్రామంలో సగటున 45మంది పింఛన్ దారులు ఉన్నారని పేర్కొ న్నారు. రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్‌రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.4వేల పింఛన్ ఇచ్చే బాధ్యత చంద్రబాబు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ నెరవేరుస్తారని అన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఇంటిలో చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున అందిస్తారని పేర్కొన్నారు. రైతులకు ఏటా రూ.20వేలు, బిసి అభ్యున్నతి తోడ్పాటును అందిస్తారని తెలిపారు. నిరుద్యోగులకు యువగళం పథకం కింద నిరుద్యోగభృతి రూ.3వేలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి తమకు అవకాశం కల్పించాలని కోరారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు

- వాహనదారులకు పోలీసుల హెచ్చరిక
- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని వాహనదారులకు పోలీసులు హెచ్చరిస్తున్నారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేనా అనే శీర్షికతో శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. సిఐ సూర్యనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలోని జ్యోతిచౌక్‌లో రోడ్డుకు అడ్డంగా నిలిపిన ద్విచక్రవాహనాలకు పోలీసులు జరిమానా విధించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను నగర పంచాయతీ వారు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేయాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు వాహనదారులు, ప్రజలు, దుకాణదారుల సహకారం ఎంతో అవసరమన్నారు.

సగిలి బిషప్ అభిషేక ఉత్సవానికి బస్సులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప జిల్లా వాసి సగిలి ప్రకాష్ ఖమ్మం జిల్లా కతోలిక మేత్రాసన బిషప్ అభిషేక మహోత్సవానికి కడప నుంచి బస్సులు బయలుదేరుతున్నాయని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆరోగ్యమాత చర్చి లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న, తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ఖమ్మంలోని దివ్య కారుణ్య బృహత్ దేవాలయం కరుణగిరి ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు, ప్రధాన అభిషేక పీఠాధిపతులు కార్డినల్ పూల ఆం థోనీ (హైదరాబాద్ అతి మేత్రాణులు) ఖమ్మం, కడప అపోస్తులిక పాలన అది. కారి ఉడుముల బాల, గాలి బాలి, నెల్లూరు పీఠాధిపతులు ఎం.డి. ప్రకాశం ఆధ్వర్యంలో ప్రకాష్ సగిలి బిషప్ అభిషేక మహోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. వేడుకలలో పాల్గొనటానికి కడప, చిత్తూరు, పోరుమామిళ్ల, బద్వేలు ప్రాంతాల నుంచి బస్సులు బయలుదేరనున్నవని చెప్పారు. కడప నుంచి ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎమ్‌డి ప్రసాదరావు ఆధ్వర్యంలో 8నసాయంత్రం బసు బయలుదేరుతుందన్నారు. సగిలి ప్రకాష్ కడప జిల్లాలో అనేక ప్రాంతాలలో పనిచేశారని, ఆయన పని చేసిన ప్రతి ప్రాంతంలోనూ ఆధ్యాత్మికం వెల్లువిరిసిందని తెలిపారు. ఆ కారణం చేతనే ఆయనను బిషప్‌గా చూడాలని ఎదురుచూసిన విశ్వాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరనున్నారని చెప్పారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ప్రజాశక్తి - మైదుకూరు

ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని లేకపోతే విపత్తు తప్పదని మైదుకూరు మున్సి పల్ చైర్మన్ మాచునూరు చంద్ర అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటిని ఆదా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేసవిలో రాబోయే రెండు నెలలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధి లో భూగర్భ జలాలు అడుగంటాయని ఫలితంగా బోర్లు ఎండిపోయాయి అని అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు రుణం తీర్చు కునే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. సొంతంగా తన ఇంటి నుంచి రోజుకు 40 వాటర్ ట్యాంకర్లకు నీటిని పట్టి మున్సిపాలిటీ ప్రజల తాగు నీటి కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఎక్కడైనా నీరు అవసరమైతే తనకు ఫోన్ చేస్తే వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తానని తెలిపారు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుప్పం పంచాయతీ వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఏనుగుల వెంకటనారాయణ (67) వృద్ధుడు వడదెబ్బతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. అధిక ఎండలకు వడదెబ్బతో అస్వస్థతకు గురై కళ్లుతిరిగి పడిపోగా, స్థానికులు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పగికే మృతిచెందాడని పేర్కొన్నారు. ఈ ఏడాది అధిక ఎండలు ఉండడంతో వృద్ధులు ఆరు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు పేర్కొన్నారు.

అన్నమయ్య సంకీర్తనలు అజరామరం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

అన్నమయ్య సంకీర్తనలు అజరామరమని ఈ సంకీర్తనల తన భక్తిని చాటుకున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవాకేంద్రంలో శుక్రవారం అన్నమయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య తన సంకీర్తనల ద్వారా తెలుగు సంగీతానికి సాహిత్యానికి ఎనలేని సేవచేశారని పేర్కొన్నారు. పదకవితా పితామహుడు అని పేరు గాంచిన అన్నమయ్య తన సంకీర్తనల ద్వార శ్రీ వెంకటేశ్వరుని భక్తిలో తరించాడన్నారు. ఆయన చూపిన గానామృతంలో తడవని తెలుగువాడు లేడంటే అతిశయోక్తి కాదన్నారు. కార్యక్రమంలో ప్రముఖ భాగవతార్ యడవల్లి రమణయ్య, డాక్టర్ హరి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్, అధ్యాపకులు పంజగల మధుసూదన్‌బాబు, కోటా ఓబులరెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్, కోశాధికారి భోగా గంగాధర్ బత్తల వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు వృద్ధుల ఉసురు తగులుతుంది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీని అడ్డుకున్న చంద్రబాబుకు వృద్ధుల ఉసురు తగులుతుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన స్వార్థ రాజకీయాలతో 66 లక్షల మంది పేదవారిని బాధించాడన్నారు. నడవలేని పెన్షన్‌దారులను పెన్షన్ కోసం సచివాలయాలకు మంచాలపై తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు. రానున్న రోజుల్లో పెన్షన్‌ను రూ.3వేల నుంచి పెంచుతామని ముఖ్యమంత్రి చెప్పారని ఆయన గుర్తు చేశారు. వాలంటీర్ల వ్యవస్థను చూసి చంద్రబాబు వెన్నులో వణుకు పుడ్తోందన్నారు. ఎన్నికల కమిషన్‌కు తనవారితో పిర్యాదు చేయించారన్నారు. 2024లో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి సంతకం వాలంటీర్ల వ్యవస్థపైననే అని ముఖ్యమంత్రి చెప్పడం సంతోషకరమన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిన వంద కుటుంబాలు

ప్రజాశక్తి - కడప

చలమారెడ్డిపల్లిలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చల్లా పవన్ కుమార్, నంద్యాల సాయి, వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, వారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులు సుమారు 100 కుటుంబాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. సామాజిక సేవ చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరి ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో మాజీ కార్పొరేటర్ బాలకొండయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, రామ లక్ష్మణ్ రెడ్డి, కిరణ్, మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య,మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాస్టర్ అహ్మద్, బెల్లం సుబ్బయ్య పాల్గొన్నారు. **మరో 50 కుటుంబాలు..** కడప నగరంలోని 44వ డివిజన్ పరిధిలో టిడిపి మహమ్మద్ స్కూల్ డైరెక్టర్ అబ్దుల్ కబీర్, మహమ్మద్ అబ్దుల్ అజీజ్ అక్రమ్ వారి మిత్రబృందం వైసిపిలో చేరారు. వారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్.బి.అంజాద్‌బాషా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు రామకృష్ణారెడ్డి, మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, జప్రుల్లా, రమేష్‌రెడ్డి, పాల్గొన్నారు.